

### తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారికి పుష్ప గుచ్ఛంతో

## స్వాగతం పలికిన ఆలేరు ఎమ్మార్వో

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో సమీపంలో మాత పితృ గోక్షేత్రంలో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న చతురాయ తన సహిత శత చండి యాగం చివరి రోజు కావడంతో తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి పాల్గొని పూజలు నిర్వహించారు. గోశాలకు విచ్చేసిన తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారికి పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికిన ఆలేరు ఎమ్మార్వో అంజిరెడ్డి, ఎసిపి రమేష్, ఎస్ఐ రాజానికర్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

సోమవారం 13, జనవరి 2025 పేజీలు - 8


### సంక్రాంతి తరువాత అర్హులైన

# ప్రతి ఒక్కరికి నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

- వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరాకు రూ. 12వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు
- నేరేడుచర్ల మండల పరిధిలో రూ. 18.57 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మంత్రి
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః సంక్రాంతి అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రూ. 12 వేలు, రైతు కూలీలకు రూ. 12వేల అందిస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలో, మండల పరిధిలో రూ. 18.57 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్‌నంద లాల్‌తో కలసి శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటి పరిధిలో టియూఎఫ్ఐడిసి నేధులు రూ. 2.79 కోట్ల రూపాయలతో బైపాస్ ఇర్చి, జాన్‌పహడ్ ఆర్‌అండ్‌బి నుండి హుజూర్‌నగర్ ఆర్‌అండ్‌బి రోడ్డుకు, జాన్‌పహడ్ రోడ్డులో రూ. 52 లక్షలతో జాన్‌పహడ్ రోడ్డు పిహెచ్‌సి సెంటర్ వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 1.50 కోట్ల రూపాయలతో నేరుడుచర్ల మున్సిపాలిటి పరిధిలో సిసిరోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. జాన్‌పహడ్ రోడ్డులో గల మసీద్‌నందు మత ప్రతినిధులతో ముఖాముఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముస్లిం అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పట్టణంలో షాదీఖానా నిర్మాణానికి రూ. 75లక్షలు మంజూరు చేస్తూ స్థలం సేకరించాలని అధికారులకు సూచించారు. అనంతరం మండలంలోని దిర్శించర్ల బాప్టిస్టు చర్చిలో క్రైస్తవ మత పెద్దలతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మిమ్మల్ని కలవడం చాలా ఆనందంగా ఉందని, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను అన్నారు. దిర్శించర్ల గ్రామపంచాయతీ వద్ద రూ. 3.38 కోట్ల రూపాయలతో దిర్శించర్ల నుండి ముత్యాలమ్మ కుంట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. దిర్శంచర్ల గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రూజ. 1.39 కోట్లతో నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ వద్ద మార్కెట్ నుండి జాన్‌పహడ్ రోడ్డు వరకు సిసిరోడ్డు నిర్మాణ పనులకు, రూ. 38 లక్షలతో మార్కెట్ నుండి ఎన్టీఆర్‌నగర్ వరకు సిసిరోడ్డు నిర్మాణ పనులకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. శిశుమందిర్ వద్ద రూ. 30 లక్షలతో గ్రంథాలయ నిర్మాణ పనులకు, రూ. 2.84 కోట్ల రూపాయలతో ఆర్ -3 కాల్వ నుండి 6వ వార్డు కల్వర్టు వరకు, రూ. 40లక్షలతో టౌన్‌హాల్ మొదటి అంతస్తు నిర్మాణ పనులకు, నేరేడుచర్ల పరిధిలో శాంతినగర్, కమలానగర్‌లతో రూ. 2కోట్లతో సిసి రోడ్డు

మిగతా 6లో

# శ్రీ రామావతారంలో నారసింహుడు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయి. అధ్యయనోత్సవాల్లో భాగంగా ఆదివారం మూడోవ రోజు నరసింహుడు శ్రీరామా అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీరామా అవతారంలో ప్రధాన ఆలయ తిరువీధుల్లో స్వామివారు ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. మరోవైపు ఆలయ అర్చకులు స్వామివారిని శ్రీరామా అలంకారంలో చూడముచ్చటగా తీర్చిదిద్దారు. ప్రత్యేకమైన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ స్వామివారు ఆలయ తిరువీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. లోక కల్యాణం కోసం స్వామివారు శ్రీరామా అవతారం ఎత్తారని అర్చకులు తెలిపారు. ఆదివారం సాయంత్రము స్వామివారు తిరు వెంకటపతి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అలాగే ధనుర్మాసంలో భాగంగా సోమవారం సాయంత్రం ఆలయంలో గోదాదేవి కళ్యాణం ఆలయ అర్చకులు నిర్వహించనున్నారు.

### మోగనున్న గ్రామపంచాయతీ

# ఎన్నికల నగారా...!

- ఆశావాహుల్లో అంతర్మథనం - రిజర్వేషన్లపై సందిగ్ధత....
- మూలకు పడుతున్న ఏకగ్రీవ ఎన్నిక...
- పునరాయణం రైట్ టు రీకాల్‌కు పెరుగుతున్న మద్దతు...




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : సర్పంచ్ పదవి పూర్తయి దాదాపు సంవత్సరం అవుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుగా సర్పంచ్ ఎన్నికలపై దృష్టి పెడుతున్నట్లు తెలుస్తోంది. నిధులు లేక గ్రామపంచాయతీలో అభివృద్ధి కుంటూ పడుతుండడంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ నెలాఖరులో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీచేసి ఫిబ్రవరి నెలలో ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసే దిశగా వెళుతున్నట్లు విశ్వసనీయమైన సమాచారం. పోటీ చేసే అభ్యర్థులు మొదట్లో గ్రామాల్లో మంచి చెడుకు పెళ్ళిళ్లకు ఫంక్షన్లకు హాజరై మేముసైతం అంటూ ఓటర్ మహాశయులకు దగ్గరగా ఉన్న పరిస్థితి. ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు ముందుగా నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరగడంతో సర్పంచ్ అభ్యర్థులు కాస్త విరామం తీసుకున్నట్లు కనిపిస్తోంది. ఇక అసలు సమస్య ఇప్పుడే మొదలైంది. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ కొనసాగిస్తాడా లేక రిజర్వేషన్ మారుస్తాడా అన్న కోణంలో సర్పంచ్ ఆశావాహుల్లో అంతర్మదనం మొదలైందనే చెప్పాలి. ఇదిలా ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవ ఎన్నిక అనే పదం రాను రాను మరుగున పడిపోతుందని చెప్పొచ్చు. ప్రజలు కలిసికట్టుగా ఒక నాయకుడిని ఎన్నుకుంటే గ్రామపంచాయతీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని మేధావి వర్గం సూచిస్తుంది. నిజంగా ఈ రోజుల్లో అలాంటి సేవ చేసే నాయకుడు ఉన్నాడా ఉంటే ప్రజలు గుర్తిస్తారా అన్న ప్రశ్నలు గ్రామాల్లో లేకపోలేదు. మంచినీరు, మురికి నీటిపారుదల, రోడ్లు, దోమల నివారణ చర్యలు ప్రజలకు ప్రత్యక్షంగా సేవ చేసే నాయకులను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. ఇక తమ రిజర్వేషన్ కే అవకాశం వస్తుందని సర్పంచ్ ఆశావాహులు డబ్బులు సిద్ధం చేసుకుంటూ చాప కింద నీరుల తమ బలబలా గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్టు సమాచారం. డబ్బులు ఖర్చు చేసి గెలిచిన సర్పంచ్ పెట్టిన పెట్టుబడిపై డబ్బులు సంపాదించాలని ఆలోచనలోనే ఉంటాడు తప్ప గ్రామ అభివృద్ధి ఏమి జరగదని మేధావి వర్గం సూచిస్తుంది. అవినీతి చేసే రాజకీయ నాయకుల భరతం పట్టాలంటే రైట్ టు రీకాల్ పునరాయణం అనే ఆయుధాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు కల్పించాలని మేధావి వర్గం సూచిస్తుంది. మనం ప్రత్యక్షంగా ఎన్నుకోబడ్డ రాజకీయ నాయకుడు అవినీతి అక్రమాలకు పాల్పడితే గద్దె దింపే అధికారమే పునరాయణం. ఈ మంచి సంప్రదాయాన్ని ఆచరిస్తే గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా త్వరలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో ఏకగ్రీవానికి ప్రాధాన్యత పెరుగుతుందా లేక లక్షల రూపాయలు ఇచ్చే నాయకులను ప్రజలు ఎన్నుకుంటారా అనేది వేచి చూడాల్సిందే.



## నేడు సంక్రాంతి ముగ్గులపోటీలు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని జై భీమ్ సాహెూ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ ఈద సంతోష గిరీశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగ్గులపోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె అన్నారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 5000 రూపాయలు, ద్వితీయ బహుమతి 3000 రూపాయలు, తృతీయ బహుమతి 2000 రూపాయలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక ప్రత్యేక బహుమతి వుంటుందని అన్నారు. పాల్గొనేవారు మర్రిగూడ ఉన్నత పాఠశాలకు నిర్ణీత సమయంలో రావాలని సంతోష సూచించారు.

## పూర్వ విద్యార్థుల మహా ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయడానికి సన్నాహక సమావేశం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో 1960 నుంచి 2023 వరకు పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ హైస్కూల్లో పూర్వ విద్యార్థుల మహా ఆత్మీయ సమ్మేళనం గురుంచి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పలువురు పూర్వ విద్యార్థులు హాజరై మాట్లాడుతూ ఎలాంటి శశబిషలు లేకుండా స్వచ్ఛందంగా పూర్వ విద్యార్థులు మహా ఆత్మీయ సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పూర్వ విద్యార్థుల మహా ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయడానికి వివిధ రకాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రిటైర్డ్ ఉద్యోగులు ప్రస్తుత ఉద్యోగులు వివిడ హెూదలో ఉన్న రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## స్వస్తిక్ మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో శాఖ గ్రంథాలయానికి పుస్తకాలు బహుకరణ

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని చండూరు రోడ్ లోగల స్వస్తిక్ మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ యజమాని రేవెల్లి వినయ్ కుమార్ మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయానికి పోటీ పరీక్షలకు ఉపయోగపడే దాదాపు 18 వేల విలువ గల పుస్తకాలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం రోజున ప్రతి యేటా సామాజిక సేవలో భాగంగా మునుగోడు శాఖ గ్రంథాలయానికి వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను బహుకరిస్తానని తెలిపారు. ఈ పుస్తకాలను పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం పుస్తకాలను బహుకరించిన రేవెల్లి వినయ్ కుమార్‌ను గంధాలయ యజమాన్యం పాఠకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు గ్రంథాలయ ఇంచార్జ్ యుగంధర్, పాఠకులు నర్సింహ, మధు, వంశి జావేద్, స్వామి, మాధురి, శివ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




# రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి

## సిఐ నవీన్ కుమార్

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : అత్యవసర సమయంలో ఆపదలో ఉన్న వ్యక్తులకు రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడాలని నాంపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అనంతుల నవీన్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నిర్వహించిన స్వామి వివేకానంద జయంతికి హాజరై పూలమాల అర్పించారు. అనంతరం యూత్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై రక్తదానం చేశారు. వీరితోపాటు స్థానిక ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి రక్తదానం చేసి మాట్లాడారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతిఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తాన్ని దానం చేయాలని ఆయన సూచించారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సన్మార్గంలో పయనిస్తూ పొరుగు వారికి సహాయ పడాలని ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. 80 యూనిట్ల రక్తదానం చేయడం గొప్ప విషయమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నామాపురం గ్రామంలో స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కంచుకట్ల సుభాష్, పొనుగోటి దామోదర్ రావు, అరుణ్ సాగర్, మాజీ సర్పంచ్ గంటా కవితా యాదయ్య, మాల్ మార్కెట్ డైరెక్టర్ గంట మల్లేష్, వెంకట పేట ఆంజనేయులు, సిలివేరు రఘు, వెంకటంపేట దశరథ ,నరసింహ, శేఖర్, విజయ్ కాంత్, నగేష్, రఘు, పాండు ,రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.




# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్‌కు ఘన సన్మానం

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియామ కమైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ బషీర్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు అజ్మత్ అలీ, రెహ్మత్ అలీ ఆధ్వర్యం లో పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నో ఏళ్లుగా సేవ కుడిగా పనిచేస్తున్నానని తనపై నమ్మకంతో పదవి ఇచ్చినా మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా పేదలకు తన శక్తి వంచన లేకుండా సేవ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అజ్మత్ అలీ, రెహ్మాత్ అలీ, మసీదు కమిటీ చైర్మన్ మహమ్మద్, కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ డివిజన్ అధ్యక్షులు షేక్ బాజాన్, ఉద్దండు, షేక్ అబ్బు, శివరామయ్య, నరసింహారావు, కత్తి సైదులు, బెబ్బులు, ఆరిఫ్, అల్తాఫ్, కాజా బాయ్, షేక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ నూతన కమిటీ సభ్యుల ఎన్నిక

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో గల శ్రీ పార్వతీ భీమలింగేశ్వరస్వామి దేవాలయ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఆలయ 16వ అధ్యక్షునిగా జుట్టుకొండ చంద్రయ్య, ఉపాధ్యక్షులు, ప్రధానకార్యదర్శిగా తొడుపునూరి కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులుగా పాలెల్లి సూరయ్య, కార్యదర్శిగా కీత శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మేళ్లచెర్వు రామమూర్తి, ముఖ్య సలహాదారులుగా రాయప్రోలు శ్రీరామయ్యశర్మ, కార్యనిర్వాహక సభ్యులుగా స్థల దాత కీత కోటయ్య, ఓరుగంటి వెంకటరమణ, రావుల రామయ్య, తుమ్మల వెంకటేశ్వర్లు, మైలారి శెట్టి భద్రయ్య,గుండు సైదయ్య, రేఖ సోమయ్య, రుద్ర వెంకటేశ్వర్లు, కొంగర శ్రీనివాస్, బాల్దూరి అంజయ్య, చింతకాయల శ్రీనివాస్, ఉద్దోజు మణి శంకర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ అధ్యక్షులు చంద్రయ్య మాట్లాడుతూ దేవాలయాభివృద్ధికి, దేవాలయంలో జరిగే వైధిక కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. దేవాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, భక్తులకు కావాల్సిన సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. దేవాలయ కమిటీ సభ్యులుగా ఉండి ఇటీవల మృతిచెందిన చింతకాయల రామచంద్రయ్య,ఉద్దోజు రమేష్‌కు రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ కీత జ్యోతిరామారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్చిన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు

- కార్మిక సంఘం మునుగోడు మండల అధ్యక్షుడు చెరుకు సైదులు
- సిఎం, మంత్రి, ఎమ్మెల్యే, చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన చేనేత కార్మికులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : చేనేత కార్మికులకు లబ్ది చేకూర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని కార్మిక సంఘం మునుగోడు మండల అధ్యక్షుడు చెరుకు సైదులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో చేనేత కార్మికులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం 2024 – 2025 సంవత్సరానికి గాను చేనేత అభయ హస్తం పథకం కింద జియో ట్యాగ్ కలిగిన చేనేత కార్మికులకు అనుబంధ కార్మికులకు, మరమగ్గాల కార్మికులకు అనుబంధ కార్మికులకు 168 కోట్ల రూపాయలతో తీసుకొచ్చిన మూడు పథకాలు నేతన్న పొదుపు, నేతన్న భరోసా, నేతన్న భద్రతతో కూడిన పథకాలు భరోసా నిస్తాయన్నారు. చేనేత కార్మికులకు ఎంతో లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ మూడు పథకాలు ఫిబ్రవరి 1 2025 నుండి మొదలవుతాయని ప్రతి ఒక్క చేనేత కార్మికుడు ఈ యొక్క పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరెళ్ళ సైదులు పాల్గొనగా కార్మిక సంఘం కార్యదర్శి సింగం శివయ్య, పట్టణ అద్యక్షుడు



చిలుకూరి మధు కార్యదర్శి కర్నాటి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల అశోక్, మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి పైదులు, సింగం గిరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పాల్వాయి జితెందర్ రెడ్డి, చెన్నారెడ్డి, చెరుకు జనార్థన్, చెరుకు మల్లయ్యయూత్ కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బడుగు శ్రవణ్ కుమార్, పలివెల చేనేత కార్మిక సంఘం కార్యదర్శి చెరుపల్లి రాము, కొరిటికల్ అదక్షుడు. చెరుపల్లి లక్ష్మయ్య, ఇతర చేనేత కార్మికులు లు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు






కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలో జరుగుతున్నరాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. కోదాడ గ్రామీణ సీఐ రజిత రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేసి మాట్లాడారు. యువతకు విద్యతోపాటు క్రీడల్లో ప్రావీణ్యం ఉంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతి మాట్లాడుతూ రెండు రోజులపాటు కోదాడలో పోటీలను నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒకరికి కృతజ్ఞతలు తెలిపారు. రెండవ రోజు 12 జిల్లాల నుంచి 120 మంది క్రీడాకారులు పాల్గొనగా టాప్ చాంపియన్ షిప్ యూత్ జూనియర్,సీనియర్ విభాగం మెన్‌లో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా వారు విజేతలుగా నిలిచారు. ఉమెన్ విభాగంలో సూర్యాపేట జిల్లా విజేతలుగా నిలిచారు. వీరితోపాటు ఉత్తమ వెయిట్ లిఫ్టర్ యూత్ ఉమెన్ విభాగంలో ఖమ్మం జిల్లాకు చెందిన ఏ తోని శ్రీ జూనియర్ సీనియర్ విభాగంలో సిహెచ్ అనూష మేడ్చల్ మల్కాజ్ గిరి, మెన్ బెస్ట్ వెయిట్ లిఫ్టర్ యూత్ లో ఖమ్మం కు చెందిన కే.అభిరామ్, జూనియర్ సీనియర్‌లో కే.మోహన్‌లు బెస్ట్ వెయిట్ లిఫ్టర్లుగా నిలిచారు. వెయిట్ లిఫ్టింగ్ పోటీలను కోదాడ ప్రాంతానికి పరిచయం చేసిన తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతిని పలువురు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మేకల వెంకట్రావు, ఎస్.ఆర్.కె.మూర్తి, దేవబత్తిని నాగార్జున, కోటిరెడ్డి, వేనేపల్లి శ్రీనివాసరావు, ఆకుల శ్రీనివాస్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుల్లారావు, జానకిరామయ్య, హనుమంత రాజు, శివ, కృష్ణమూర్తి, శ్రీనివాస్, గణేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీలు ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి




కోదాడ, మేజర్‌న్యూస్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి వాలీబాల్ మరియు ముగ్గుల పోటీలను నిర్వహించారు, ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు పాల్గొని క్రీడలను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడలలో రాణించి గ్రామ పేరును జిల్లా ,రాష్ట్ర స్థాయిలలో నిలిపి పుట్టిన ఊరికి ఖ్యాతిని తేవాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మామిడి రామారావు, తమలపాకుల లక్ష్మీనారాయణ, కొమరబండ మత్స్యశాఖ డైరెక్టర్లు బత్తుల కిట్టు యాదవ్, వేముల వీరబాబు, కొర్ర పిడతల వీరబాబు, చట్టం మురళి, కర్లపూడి బాలకృష్ణ, మంద నాగేంద్రబాబు, సంపేట నరేష్ గౌడ్, షేక్ నస్రత్, దేవపంగు ధన మూర్తి, ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజర్స్ చట్టు భాను, సిద్ధు, గోపి చారి, దాసరి అఖిల్, యువకులు పాల్గొన్నారు.

# బాధితునికి ఆర్థిక సహాయం అందజేత



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రం లోని ముక్తాపూర్‌కి చెందిన ఇట్టమోని బాలరాజ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి పడి రెండు కాళ్లు నడుముకు గాయం కావడంతో ఆదివారం టీఆర్ ఫౌండేషన్ చైర్మన్, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ ఆయనను పరామర్శించి ఫౌండేషన్ తరపున రూ 10,000 ల ఆర్థిక సహాయాన్ని బాధితుడికి అందజేశారు.ఈ కార్యక్రమంలో టీఆర్ యువసేన అధ్యక్షులు వనందాస్ ప్రవీణ్, నాయకులు బందారు ప్రకాష్ రెడ్డి, సన్న నరసింహ, కొండమడుగు ఎల్ల స్వామి, నరేందర్, మహేష్, సప్పిడి చంద్రశేఖర్ రెడ్డి, బందారు శేఖర్ రెడ్డి, నరసింహ, సిద్దగోని మహేష్, గోదాసు శ్రీశైలం, శ్రీరాం, పాండు, గోలనకొండ శ్రీశైలం, బందారు వినోద్ రెడ్డి, ఎల్లయ్య, దయాకర్, మహేష్, రామచంద్రన్ తదితరులు ఉన్నారు.

# కెసిఆర్‌ను కలిసిన స్వప్న పుల్ రాజ్ గౌడ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నూతన సంవత్సర సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు బిఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు బాధపెల్లి స్వప్న పులి రాజ్ గౌడ్ తెలిపారు. వియాన్ శ్రీ, శంకర్, చిన్ను తదితరులు ఉన్నారు.

# గాలిపటాలు ఎగరవేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి



## జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చేరాల సుధీర్ కుమార్

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా యువత గాలిపటాలు ఎగర వేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాలకు గురి కావద్దని యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చేరాల సుధీర్ అన్నారు. ఆదివారము బుధవారం పోచంపల్లి పురపాలక కేంద్రంలో వారు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు సరదాగా సంతోషంగా జరుపుకోవాలంటే తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాలకు గురికాకుండా పండగ జరుపుకోవాలని అన్నారు. గాలిపటాలు ఎగరవేసే ముందు విద్యుత్ తీగలు లేకుండా చూసుకోవాలని,ఎక్కడైనా దూరంగా మైదానంలో రీలింగ్ ఉండే భవనాలపై ఎక్కి ఎవరికి వారు తగు జాగ్రత్త తీసుకొని యువత గాలిపటాలు ఎగర వేసుకోవాలన్నారు. గాలిపటాలు ఎగరవేసే సమయంలో ఎగిరే పక్షులకు హాని కలవకుండా ఉండే దారాన్ని వాడాలని అన్నారు మార్కెట్లో దొరికే చైనా మాంజాని అరికట్టాలని, దీంతో బైక్ లపై వెళ్లే వాహనదారులకు ప్రమాదం జరిగే అవకాశం ఉండడంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని శివారెడ్డిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల ప్రభాకర్ రెడ్డి సతీమణి రేణమ్మ అనారోగ్యంతో మరణించడంతో ఆదివారము పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి సామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్, వారాల రామచంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆదివాసి సమ్మేళన మహాసభను జయప్రదం చేయండి



## గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రమావత్ దినేష్ నాయక్..!

## ముఖ్యఅతిథిగా హాజరుకానున్న భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం ఈనెల 19వ తేదీన గిరిజన, ఆదివాసి సమ్మేళన సభ విజయవాడ వేదికగా నిర్వహిస్తున్నట్లు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ దినేష్ నాయక్ తెలిపారు. ఆదివారం నాగార్జునసాగర్లోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో గోడపత్రికలు, కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఈ సందర్భంగా గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రమావత్ దినేష్ నాయక్ మాట్లాడుతూ అట్టడుగున నివసిస్తున్న గిరిజనులంతా ఏకమై ఐక్యమత్యంతో ఉండి సంకటితం కావాలన్నారు. మన హక్కులను కాపాడుకునేందుకు మనమే ఉద్యమించాలన్నారు. గిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సమాఖ్య జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే గిరిజన ఆదివాసి సమ్మేళన సభ జయప్రదం చేయాలని ఆయన గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్, ఏపీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు, సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ కేరళ ఐజి లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్ మరియు ప్రముఖ నేతలు హాజరవుతున్నారన్నారు. అదేవిధంగా గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో గిరిజన కళాబృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. గిరిజన ప్రజల జీవన ప్రమాణం స్థాయిని పెంచే లక్ష్యంతో గిరిజనుల ఆత్మగౌరవానికై జరిగే గిరిజన ఆదివాసి సమ్మేళన సభకు వేలాదిగా గిరిజన ఆదివాసిలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిపిఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ సర్దార్ నాయక్, రాష్ట్ర నాయకులు జటావత్ వెంకటేష్ నాయక్, దిరావత్ రమేష్ నాయక్, జటావత్ భూరో నాయక్, గోలియా నాయక్, జటావత్ భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# టిఆర్ఎస్ నాయకుల ముందస్తు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షినించ్చాయి.. ప్రతి పక్ష పార్టీ నాయకులకు రక్షణ లేకుండా పోయింది. పార్టీ కార్యాలయాల మీద దాడులు పెరిగాయి. ఏ సందర్భం వచ్చిన ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్ట్‌లు చేయడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారింది. ఆదివారం అరెస్ట్ చేసిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్, బిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షులు గునిగంటి సంతోష్. నాయకులు. మేకల శాంతయ్య ఉన్నారు.

**రాజాపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై



శనివారం కాంగ్రెస్ అనుబంధం ఎన్ఎస్‌యుఐ చేసిన దాడిని తీవ్రంగాతీవ్రంగా ఖండిస్తున్నామని,బీఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్‌అన్నారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల కార్యాలయాల పైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు అలవాటుగా మారిందని ఇది ప్రజాస్వామ్యం లో మంచి పరిణామం కదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్భలంతోనే కాంగ్రెస్ కుండాలు రెచ్చిపోతున్నారని తెలంగాణలో ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం తెస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నిస్తే దాడులు చేస్తుందని మండిపడ్డారు. అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక కాంగ్రెస్ పార్టీ తన గుండాలను పంపి దాడులు చేయించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మోసపూరితమైన పథకాలతో ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చిందన్నారు. 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో ఈ రాష్ట్రంప్రశాంతంగా ఉందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గుండా రాజ్యాంగ మారిందని ఎద్దేవా చేశారు. 60 లక్షల సభ్యత్వాలు ఉన్న మేము తలుసుకుంటే మీ పార్టీ కార్యాలయాలు కనుమరుగు అయిపోతాయని, మరోసారి ఇలాంటి దాడులు పునారావృతమైతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర నాయకులు మధుసూదన్ రెడ్డి, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఉపేందర్, ఎర్ర గోకుల జస్వంత్, బెడిదే వీరేష్,గుంటి కృష్ణ,నాగిర్తి గోపాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** భువనగిరిలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై జరిగిన




దాడిని నిరసిస్తూ భువనగిరి ధర్నాకి వెళ్తున్న స్థానిక బిఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిలో మథర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, మోత్కూర్, అడ్డగూడూరు మండలాల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, కొండ సోమల్లు, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, పానుగుల్ల విష్ణుమూర్తి, దర్శనాల అంజయ్య, పాశం విష్ణువర్ధన్ రావు, కూరెళ్ళ వీరపెద్దులు, మేకల జగన్, చుక్క అశోక్, అన్నందాసు విద్యాసాగర్, పబ్బు ప్రవీణ్, శ్రీను, జిట్ట సాయి కుమార్, తోట నవీన్ ఉన్నారు.

**తుర్కపల్లి :** ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు



బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా మండలంలోని బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసిపోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, మాజీ సర్పంచులు, సురేష్ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రహమత్ షరీఫ్, నాయకులు భూక్య రవీందర్ నాయక్, మేకల బాలకృష్ణ, భాస్కర్ నాయక్, తదితరులు ఉన్నారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షులుగా నాకు అవకాశం కల్పించండి

## పోతేపాక సాంబయ్య



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లాలో భారతీయ జనతా పార్టీ పటిష్టత, గ్రామస్థాయి నుండి జిల్లా వరకు పార్టీ నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలలో ప్రజా ఉద్యమాలలో చురుకైన పాత్ర వహిస్తూ మన పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ పటిష్టత లక్ష్యంగా కృషి చేస్తున్నాము. ఎస్.సి. సామాజిక వర్గానికి చెందిన నేను ఈ జిల్లాలో పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఎస్.సి. సామాజిక వర్గానికి పార్టీ జిల్లా అధ్యక్షునిగా పనిచేసే అవకాశం కలుగలేదు. నేను పార్టీలో గత 29 సంవత్సరాలుగా ఏ పదవి ఉన్నా, లేకపోయినా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి. వరకు వివిధ హోదాలలో పనిచేస్తూ పార్టీ పటిష్టత లక్ష్యంగా నేటికీ ప్రతి కార్యక్రమంలో క్రియా శీలకంగా పనిచేస్తున్నాను. ప్రధానంగా జిల్లాలో పార్టీ సీనియర్ నాయకులతో పాటు కార్యకర్తలతో సత్సం బంధాలు కలిగి ఉంటూ అందరిని కలుపుకుని పోతూ పార్టీ కోసం పని చేస్తున్నాను. నల్లగొండ జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రతి అసెంబ్లీ నియోజక వర్గం లోనూ 50వేలకు పైగా ఎస్.సి. ఓటర్లు ఉన్నారు. ఎస్.సి. సామాజికవర్గానికి చెందిన నాకు జిల్లా పార్టీ అధ్యక్షుని పనిచేసే అవకాశం కల్పిస్తే మరింత మంది ఎస్.సి.లు పార్టీ వైపుకు మరింత మెగ్గు చూపే అవకాశం కలుగుతుదింది. ఎన్.సి.లతో పాటు అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారితో నాకున్న సన్నిహిత సంబంధాల క్రమంలో అన్ని వర్గాలను కలుపుకుని పోతూ జిల్లాలో పార్టీని అన్ని స్థాయిల్లో మరింత పటిష్టం చేయగలుగుతాను. నేను ఇప్పటి వరకు పార్టీ కోసం చేసిన సేవలు, నాకు పార్టీ కల్పించిన అవకాశాలు, నాకు అన్ని స్థాయిల నేతలు, కార్యకర్తలతో ఉన్న సన్నిహిత సంబంధాలను పరిశీలించి తమరు నల్లగొండ జిల్లా పార్టీ అధ్యక్షునిగా పనిచేసే అవకాశాన్ని కల్పించాలని కోరుతున్నాను.

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య చేతుల మీదుగా

# వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్‌లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో వాలీబాల్ టోర్నమెంట్‌ను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ యువ దినోత్సవం సందర్భంగా ఈ యొక్క టోర్నమెంట్ ఏర్పాటు చేయడం సంతోష దాయకమని వివేకానందుని స్పూర్తితో ముందుకు పోవాలని క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరు క్రీడా స్పూర్తితో ఆడాలని అన్నారు. మొదటి బహుమతి 5016,రెండవ బహుమతి 2516, మూడవ బహుమతి 1516. మొదటి బహుమతి దాత కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య అని ఆర్గనైజర్స్ తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం ఆంజనేయులు యాదవ్, న్యూస్ టు డే యూ ట్యూబ్ ఛానెల్ హరీష్, సూర్య రిపోర్టర్ బెజవాడ శంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మురళీ కృష్ణ, మాజీ సర్పంచ్ పంబల అంజయ్య, పంబల పర్వతాలు, ఎల్లయ్య, వాలీబాల్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ చంద్రశేఖర్ గౌడ్, సిద్దు, వీరేందర్, వాసుదేవ్, భాను, విజేయుడు, నాగరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను

# ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : జనవరి 27న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి మందకృష్ణ మాదిగ రాక ఆలేరు మండలం శారాజీపేటలో డప్పులతో ప్రచారం ఫిబ్రవరి 07న హైదరాబాద్‌లో వెయ్యి గొంతులు లక్ష డప్పులతో మహాప్రదర్శన. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, ఎంఇఎఫ్ మాదిగ కళామండలి, అనుబంధ సంఘాల ప్రచార సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించిన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దానిలో భాగంగా మహాజననేత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న 1000 గొంతులు లక్ష డప్పులతో హైదరాబాద్‌లో నిర్వహించబోయే మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జనవరి 27న మాదిగల డప్పు చప్పులతో నిర్వహించబోయే మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కొరకై జిల్లాలోని ప్రతి గ్రామం నుండి మాదిగ బిడ్డలు ప్రతి ఒక్కరు డప్పును చంకన వేసుకొని రావాలని పిలుపునిస్తూ జనవరి 29న ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలంకు వస్తున్న మాదిగ కళాకారుల రథయాత్రను విజయవంతం చేయాలని పిలుపుని పిలుపునిస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో వెయ్యి గొంతులు లక్ష డప్పులతో నిర్వహించబోయే మహా ప్రదర్శనకు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, కార్యక్రమ సమన్వయ కర్త సీనియర్ ఎమ్మార్పియస్ నాయకులు చిలుకు కిష్టయ్య మాదిగ, మాజీ ఉప సర్పంచ్ పుట్టల కిష్టయ్య మాదిగ, మాజీ వార్డు మెంబర్ పుట్టల స్వామి మాదిగ, మండల డప్పు కళాకారుల సంఘం కో ఆర్డినేటర్ కంతి దిలీప్ మాదిగ, జెరిపోతుల కృష్ణ మాదిగ, పుట్టల యాదగిరి మాదిగ, జనగాం కిష్టయ్య మాదిగ, జెరిపోతుల చంద్రయ్య మాదిగ, మాజీ వార్డు మెంబర్ కంతి రాము మాదిగ, కంతి మహేందర్ మాదిగ,పుట్టల అనిల్ మాదిగ, కంతి అనిల్ మాదిగ, చిలుకు ప్రకాష్ మాదిగ, కంతి సాయి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద 162 జయంతి వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : భారతీయ ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి చాటిన తత్వవేత్త స్వామి వివేకానందుడు అని బిజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 162 జయంతి సందర్భంగా మునుగోడు మండల కేంద్రములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సాంస్కృతిక వైభవాన్ని విశ్వ వ్యాప్తి చేయడంలో ఆయన నిరంతరం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోడిగే అశోక్, రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, జిల్లా అధికార ప్రదినిధి మాధగోని నరేందర్ గౌడ్, పుల్కరం సైదులు, గోలి లింగస్వామి,కర్నాటి లింగయ్య, ప్రధాన కార్యదర్శి అక్కేనపెల్ళి సతీష్ ,దళిత మోర్చా పందుల యాదయ్య, చేరుకు మల్లయ్య, మజీద్, ధామ్ విష్ణు, కారింగు అనిల్, కొండ మల్లేష్, కొత్త శంకర్, బోల్గురి కృష్ణ, ఎర్పుల క్రాంతి, ఒడిగా స్వామి, కట్కూరి నరేందర్, నెల్లకంటి రమేష్, పందుల నరేష్, పెరుమాళ్ళ రామ్, వనం విజయ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



**కోదాడ :** కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో శ్రీ వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక దేవాలయం వద్ద ఉన్న వివేకానంద స్వామి వారి విగ్రహానికి పూల మాలతో అలంకరించి యువకులు, గ్రామ పెద్దలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువజన సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు నందుల లక్ష్మీనరసింహ శాస్త్రి మాట్లాడుతూ స్వామి వివేకానందుల వారు యావత్ ప్రపంచ యువతకు ఆదర్శమని, భారతమాత ప్రియ పుత్రుడిగా భారతమాత సేవ కోసం యువత నిరంతరం తపించాలని, దేశ ప్రేమ దేశభక్తి గురించి ఎప్పుడూ మాట్లాడుతుండేవారని, యువతలో నిద్రాణమై ఉన్న శక్తిని తన సూక్తులతో ఉత్తేజపరిచే వారిని అన్నారు. ఈ సందర్భంగా యువతకు ఆదర్శంగా నిలిచి తొగర్రాయి గ్రామానికి చెంది నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన జడ నాగ లక్ష్మి, వట్టికూటి వెంకటేష్, వార్డ్ ఆఫీసర్, మేడ్చల్ మున్సిపాలిటీలో ఉద్యోగం సాధించిన ఇరువురికి ఘన సన్మానం చేశారు. వీరిని ఆదర్శంగా తీసుకొని యువత కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని, మన ఊరికి మంచి పేరు తేవాలని యువజన సంఘం అధ్యక్షుడు మామిడి కాశయ్య అన్నారు. కార్యక్రమంలో ఖాసింబాబా, యశ్వంత్, రామ్, నజీర్, ఏడుకొండలు, వెంకన్న, వినయ్, సుప్రియ, జ్యోత్స్న యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** భారతీయ ఆధ్యాత్మిక ఆధునిక దార్శనికుడు శ్రీ స్వామివివేనంద అని హుజూర్‌నగర్ శ్రీ స్వామి వివేకానంద విగ్రహా ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు పశ్య శ్రీనివాస్‌రెడ్డి,నల్లగొండ జడ్‌పి సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డిలు అన్నారు.ఆదివారం శ్రీ స్వామివివేకానంద 163వ జయంతి సందర్భంగా పట్టణంలో గల వివేకానంద కాంస్య విగ్రహానికి సీనియర్ పాత్రికేయులు నూకల నరేందర్ రెడ్డి పూమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి రోజున దేశం జాతీయ యువజన దినోత్సవం నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. యువతకు స్ఫూర్తి ప్రధాత, చరిత్ర మరువని మహోన్నతమైన వ్యక్తి శ్రీ స్వామి వివేకానంద అని ఆయన సేవలను కొనియాడారు. ప్రపంచ దేశాలకు భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని తెలియచేసిన ఘనత స్వామి వివేకానందుడికి దక్కుతుందన్నారు.ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా భారతీయ మూలాలను కాపాడుకోవాలని కోరారు.కార్యక్ర మంలో మున్సిపల్‌వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్‌రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,గెల్లి అప్పారావు, కుక్కడపు రాంమోహన్‌రావు, అంకతి అప్పయ్య,బొంత రామిరెడ్డి,తండు సైదారత్నం, పొట్టుముత్తు సోమలక్ష్మి, పొలిశెట్టి లక్ష్మీనరసింహారావు, సూర్యప్రకాష్‌రావు, అనంతరాములు పాల్గొన్నారు.



**బొమ్మలరామారం :** మండలంలోని మేడిపల్లి గ్రామంలో యువజన దినోత్సవం



సంధర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి యాదాద్రి భువనగిరి బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరాన్ని మేల్కొలిపి, ఆత్మవిశ్వాసం, దేశభక్తిని నింపే స్వామి వివేకానంద బోధనలు యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని, హిందుమత గొప్పతనాన్ని ప్రపంచ నలుమూలలు చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు వంగేటి విజయ్ భాస్కర్‌రెడ్డి, వేముల నరేష్, జగ్గర్ల ఆనంద్‌గౌడ్, అఖిలపక్ష నాయకులు సర్విగోవింద్‌గౌడ్, లతా నర్సింహ, మోటె రమేష్, ఆంజనేయులు, శ్రీశైలం,లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని వివేకానంద



యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారము స్వామి వివేకానంద 162వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు చేరాల నరసింహ ఆధ్వర్యంలో వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గునిగంటి మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గోశిక కార్తీక్, ఉపాధ్యక్షుడు కిష్టోజు బ్రహ్మచారి, సహ కార్యదర్శి చెడదుడుపు జానకి రాములు, కోశాధికారి రేగొండ శ్రీశైలం, గౌరవ సభ్యులు భోగ రఘు, అంకం యాదగిరి, వంగూరి అంజయ్య, గాండ్ల సత్యం, ఎర్రగుంట్ల చంద్రం, కిష్టోజు ప్రభాకర్ చారి, కాశీ వీరేశం జోగు బుచ్చిబాబు, అన్నం కిష్టయ్య, శ్రీను సంఘం సభ్యులు పాల్గొన్నారు.




**చండూరు :** మున్సిపల్ కేంద్రంలో ఆధ్యాత్మిక వేత్త స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను హైందవ సంఘటిత శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్రసంకల్పం కలిగిన వంద మంది యువకులు నాతో ఉంటే దేశ స్వరూపాన్నే మారుస్తానన్న స్వామీజీ మాటలు దేశ యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. “బలమే జీవనం బలహీనతే మరణం” అని వివేకానందుడు చెప్పిన ధీరవాక్కులు పోరాటస్ఫూర్తిని రగిలిస్తాయన్నారు. లేవండి మేల్కొనండి గమ్యం చేరే వరకు విశ్రమించకండి అని గర్జించిన స్వామి వివేకానందుని జీవితం ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని భారతమాత సేవలో తరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయ కులు అన్నేపర్తి యాదగిరి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, యువమోర్చా జిల్లా నాయకులు సోమ శంకర్, జిల్లా నాయకులు తడకమల్ల శ్రీధర్, ఇరిగి ఆంజనేయులు, సామ వెంకట్ రెడ్డి, బిజిలి యాదయ్య, మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి, సీనియర్ నాయకులు చెనగాని శేఖర్, పళ్లెగొని చంద్రమౌళి, కారింగు విజయ్, యువ మోర్చా మాజీ మండల అధ్యక్షులు ఆస్కాని శ్రీను, యువ మోర్చా నాయకులు వేముల పవన్, బూత్ అధ్యక్షులు తోకల రవీందర్, చిట్టిప్రోలు వెంకటేశం, చెరిపల్లి కృష్ణ, పున్న అరుణోదయ, పల్లపు స్వామి,మండల నాయకులు పులిజాల రవీందర్, బోయపల్లి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** నేటి యువత దేశ సేవలో విరివిగా పాల్గొనాలని ఎమ్మెల్యే మందుల





సామేల్ పిలుపునిచ్చారు. ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని మోత్కూర్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని మాట్లాడారు. యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో నడవాలని అన్నారు. రక్తదానము గొప్పనైన దానమని, ఆరోగ్యవంతమైన ప్రతి ఒక్కరు రక్తదానము చేసి మరొకరి ప్రాణములు కాపాడాలన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని తెలిపారు. అనంతరం మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గ్రామీణ కబడ్డీ, వాలీబాల్ క్రీడోత్సవాలను ప్రారంభించారు. క్రీడలు దేహదారుఢ్యానికి మానసికొల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విమల వెంకటేశ్వర్లు, సింగల్ విండో చైర్మన్ పి వెంకటేశ్వర్లు, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** యువతకు ఆదర్శం వివేకానందుని జీవితమని, వారి ఆశయ సాధన



కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పద్మశాలి యువజన సంఘం భవనంలో యువజన సంఘం అధ్యక్షులు వినయ్ కుమార్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల్లో భారతదేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుడు అని అన్నారు. ఆయన బోధనలు నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని చెప్పారు. యువత వల్లే భారతదేశం శక్తివంతమైన దేశంగా ఎదిగింది అన్నారు. చెడు మార్గాలకు దూరంగా మెలుగుతూ యువత రాబోయే తరానికి మార్గదర్శకంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బడుగు శ్రీరాములు, గోలి శ్రీను, శివ భక్త మార్కండేయ దేవస్థానం కమిటీ అధ్యక్షులు గోశిక నరసింహం, ధర్మకర్త గుర్రం పాండురంగ, దుర్గా ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు గోషిక బాలరాజు, బడుగు జయప్రకాష్, బాల నరసింహ, గోశిక రవీందర్ పాల్గొన్నారు.



**చౌటుప్పల్ :** చౌటుప్పల మండలంలోని పంతంగి గ్రామ భారతీయ జనతా పార్టీ 18,19, 20, 21 బూత్‌ల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వివేకానంద భావి భారతానికి ఆదర్శంగా నిలిచిన మహాయోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోయ ఇందిర సంజీవ, బూత్ అధ్యక్షులు మార్గం వెంకటేష్, మిర్యాల సంతోష్,అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం, మాజీ బీజేపి మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్, శాగ చంద్రశేఖర్ రెడ్డి, మిర్యాల రవి, బొమ్మల వెంకటేష్, బాతరాజు వెంకటేష్, దిండు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, కొంగరి కృష్ణ అన్నారు. ఆదివారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్‌కి చెందిన కుక్కలి బాలయ్యకి రూ.60,000 మరియు పోతగల్ల బుచ్చమ్మకి రూ.14,000ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ సన్న నరసింహ, ధర్మకర్త ఊడుగు శ్రీకాంత్, గుండ్ల రాజు, కొండమడుగు రాజు, అరుణోదయ సంఘం అధ్యక్షుడు మీసాల శ్రీను, మునుకుంట్ల పోచయ్య, రుద్ర వెంకటేష్, మూనుకుంట్ల బాలరత్నం, మునుకుంట్ల రఘు, కొండమడుగు రామేశ్వర్, కొండమడుగు రోషన్, కారింగ్ శ్రీను, గోళనుకొండ నాగేష్, మునుకుంట్ల బాలకృష్ణ, పొత్తగల్ల ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపు నిర్వహకుడిపై కేసు నమోదు




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని బొజ్యా తండాకు చెందిన సబావత్ సునీల్ ఇంట్లో నిర్వహిస్తున్న బెల్టు షాపుపై స్థానిక ఎస్‌ఐ మునగాల కృష్ణారెడ్డి రైడ్ చేశారు. సుమారు 90 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా బెల్టు దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# పెద్దమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి ఆలయ 17వ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. పుణ్య వచనం, గణపతి పూజా, హెూమంను నిర్వహించారు. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పారునంది లక్ష్మణమూర్తి శర్మ శాస్త్రోక్తంగా పెద్దమ్మ తల్లి, నాగ దేవత, సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ స్వామి, నవ గ్రహాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మన్నె భీమయ్య, ఉపాధ్యక్షుడు మొలకల రమేష్, మన్నె వెంకటేష్, బండారు చిరంజీవి, కోమటి మత్స్యగిరి, లింగయ్య, బొల్లేపల్లి వీరేశ్, బుంగపట్ల సత్యనారా యణ, కోమటి జనార్ధన్,బుంగపట్ల శ్రీహరి, నారబోయిన ఉపేందర్, బుంగపట్ల మత్స్యగిరి, జినుకల మత్స్య గిరి, కోమటి మణి, గణేష్,భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

(మొదటిపేజీ తరువాయి)

నిర్మాణ పనులకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. మండల పరిధిలో పలు గ్రామాలలో మంజూరైన ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.70లక్షలతో నిర్మించే సిసిరోడ్డు పనులకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పిల్లలు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో రూ.300 కోట్లతో ఇంటిగ్రెటెడ్ రెసిడె న్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామన్నారు.ప్రతి వ్యక్తికి త్వరలో ఆరు కేజీల సన్నబియ్యం ఇస్తామని, బీసీల కొరకు కులగణన, ఎస్సీ వర్గీకరణ, ఆర్‌టిసిలో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రూ.10లక్షల వరకు ఆరోగ్య శ్రీ సేవలు వంటి పథకాలు చేపడుతూ అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కొరకు ఎన్నుకున్న ప్రభుత్వం నిజాయితీగా,పారదర్శకంగా 24 గంటలు పనిచేస్తుందన్నారు.ఒక్క సంవత్సర కాలంలో ఇంత అభివృద్ధి, సంక్షేమం చే పట్టడం తన 30 సంవత్సరాల రాజకీయ చరిత్రలో చూడలేదని మంత్రి తెలిపారు.హుజూర్‌నగర్,కోదాడ నియోజకవర్గాలకు చెందిన ప్రజలు చూపెడుతున్న అభిమానాన్ని, అప్యాయతలను మీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని మీకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకరావాలని తెలిపారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కబడ్డీ పోటీలను ప్రార ంభించి వీక్షించారు. యువత చదువుతో పాటు ఆటలపై శ్రద్ధ చూపాలన్నారు.కార్యక్రమంలో ఇంఛార్జి ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత, ఆర్‌అండ్‌బి ఈఈ సీతారామయ్య, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, ఆర్‌అండ్‌బి డీఈ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సైనిక్ గ్రూప్ ద్వారా

# పేద విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆదివారం సైనిక గ్రూప్ ద్వారా త్రివిధ దళాలు,స్టేట్ పోలీస్ ఉద్యోగం సాధించాలి అనే పట్టుదల ఉన్నవారి కోసం మీకు మేము అండగా ఉన్నామని సైనిక గ్రూప్ వాళ్ళు సోషల్ మీడియా ద్వారా వివిధ జిల్లాలలో ఉన్న పేద విద్యార్థులను పరిగణలోకి తీసుకొని దేశ సేవలో చేరాలనుకునే పేద విద్యార్థుల కోసం ఆదివారం రోజు సైనిక గ్రూప్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బండారి ప్రసాద్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా భారత సైన్యంలో చేరాలనుకునే పేద విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.యాదాద్రి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సైనిక గ్రూప్ ద్వారా ఇలాంటి మంచి కార్యక్రమం చేయడం నాకు చాలా ఆనందంగా ఉందని ఈ సైనిక గ్రూప్ ద్వారా ఇప్పటిదాకా 100 మందికి పైగా భారత సైన్యంలో చేరడం చాలా సంతోషకరమైన విషయం, అలాగే ఇంకా రెండు తెలుగు రాష్ట్రాలలో ఎవరైతే భారత సైన్యములో చేరాలనుకునే పేద విద్యార్థులకు అండగా ఉండడం,అలాగే వాళ్లకు కావాల్సిన స్టడీ మెటీరియల్, జిల్లాల వారీగా వారికి అందించడమే సైనిక గ్రూపు లక్ష్యం దాని నిర్వాహకులు చౌహాన్ కృష్ణ, లోకేష్‌ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు.

# మునుగోడు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎవరు...?

- మండల అధ్యకుడు లేకపోవడంతో తీవ్ర నిరాశ నిస్పృహలో కార్యకర్తలు, నాయకులు
- బిఆర్ఎస్ పార్టీకి మండల పార్టీ అధ్యక్షుడు అవసరం లేదా...?
- అధ్యక్షుడిగా పగిళ్ల సతీష్ అని వినిపిస్తున్న మాటలో ఎంతవరకు నిజం...?

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలంలో సంవత్సర కాలం నుండి బిఆర్ఎస్‌కి మండల అధ్యక్షులు ఎవరు లేకపోవడంతో నిఖార్సయిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తీవ్ర నిరాశ నిస్పృహలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయే సరికి పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు నాయకులు దిక్కుతోచని స్థితిలో పడి కొంత మంది బహిరంగంగా ఇతర పార్టీల్లోకి వలస వెళ్ళారు.కొంత మంది పార్టీని నమ్ముకుని అలాగే కొనసాగుతున్నారు.రాష్ట్రంలో ప్రతి పక్ష పాత్ర పోషిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి మండలంలో మండల అధ్యక్షుడు లేకపోవడంతో సరియైన ప్రతిపక్ష పాత్ర పోషించడంలో పూర్తిగా విఫలమైనట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. పార్టీ ఇచ్చిన ఆదేశాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయడానికి ప్రస్తుతం మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న పగిళ్ల సతీష్ తనదైన శైలిలో బాధ్యత తీసుకొని కార్యక్రమాలను నడిపిస్తున్నారని కార్యకర్తల్లో మంచి అభిప్రాయం ఉంది. మండల పార్టీ అధ్యక్షుడు లేకపోవడంతో కార్యకర్తలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని వెంటనే నూతన మండల కమిటీని నియమించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం ఇన్చార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి నాయకులు ఇటీవల కలిసి వాపోయారని చర్చ జరుగుతుంది. త్వరలో రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో పట్టు సాధించడం కోసం పనిచేస్తామని అధికార పార్టీపై ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని విన్నవించుకున్నట్లు తెలుస్తుంది. ఇప్పటి వరకు మండలంలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న పగిళ్ల సతీష్ కమ్యూనిస్టు ఉద్యమం నుండి వచ్చిన వ్యక్తిగా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. నిజాయితీకి మారుపేరు అందరితో కలిసి మెలిసి ఉండే వ్యక్తి మునుగోడు మాజీ ఎంఎల్‌ఏ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి నమ్మిన బంటుగా, మంచి వాక్చాతుర్యంతో మాట్లాడే వ్యక్తిగ పార్టీ కోసం నికార్సుగా పని చేసే వ్యక్తిగా గుర్తింపు ఉండి మండలంలో ఎవరి నోట విన్న మండల అధ్యక్షుడిగా పగిల్ల సతీష్ పేరే సూచిస్తున్నట్లు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అతనైతే చాలా బాగుంటది పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేసే వ్యక్తిని అనుభవంతో ఉన్న వ్యక్తి అని మండల వ్యాప్తంగా జోరుగా చర్చ జరుగుతుంది.నిరుపేద కుటుంబం మరియు చలిమెడ గ్రామం మాజీ ఉపసర్పంచిగా పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తిగ కార్యకర్తల దృష్టిలో సదాభిప్రాయం ఉండి. అందరివాడుగా మంచి గుర్తింపు పొందారు.ఇక నియోజక వర్గం ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాత్రం నూతన మండల అధ్యక్షుడు నియామకం గురించి ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదని బిఆర్ఎస్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీకి మొదటి నుంచి ఉన్న కొంత మంది నాయకులు మండల పార్టీ అధ్యక్ష పదవికి తీవ్రంగా పోటీ పడుతున్నట్లు చర్చ కూడా తీవ్రంగా జరుగుతుంది.కానీ ఇటీవల టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మునుగోడు ఎంఎల్‌ఏ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని కలిస్తే జనవరి నెలలో మునుగోడు నూతన మండల కమిటీని వేస్తానని కార్యకర్తలకు హామీ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. కానీ జనవరి నెల సగం పూర్తయిన కానీ ఇంతవరకు మండల అధ్యక్షుడు పదవి గురించి మాట్లాడకపోవడం పట్ల కార్యకర్తల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా ప్రస్తుత మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న పగిళ్ల సతీష్ కమ్యూనిస్టు ఉద్యమంలో విద్యార్థి యువజన నాయకుడిగా జిల్లా స్థాయిలో పనిచేసిన అనుభవం కలిసొచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం.ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఫుల్ టైంగా పనిచేస్తూ పార్టీ కోసమే నమ్మిన వ్యక్తి గా కూసుకుంట ప్రభాకర్ రెడ్డికి నమ్మిన భంటుగా అన్ని విషయాలలో పార్టీ నిర్మాణంలో క్యాడర్ ని కాపాడే విషయంలో సఫలీకృతమైనట్టు స్పష్టంగా అర్థమవుతుంది. సభలు సమావేశాలలో ప్రతిపక్ష పాత్ర పోషించడంలో నికార్సుగా వాక్చాతుర్యంతో మాట్లాడే విధానం వెన్నతో పెట్టిన విద్య అతనికి అన్నట్లుగా కూడా చర్చ జరుగుతుంది. మండల అధ్యక్ష పదవికి ఆశవాహుల జాబితాలో మండలంలో ముగ్గురు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి మొదటి పేరు పగిళ్ల సతీష్, మందుల సత్యం,పూల వెంకన్న లు కూడా తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు మండల వ్యాప్తంగా జోరుగా చర్చ జరుగుతుంది. ఏది ఏమైనా మండల అధ్యక్షుడు పదవి విషయంలో ఆచితూచి అడుగులు వేస్తూ అనుభవం, వాక్చాతుర్యం ఉన్న వ్యక్తికి కట్టబెట్టాలని మునుగోడు నియోజకవర్గం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఒక నిర్ణయానికి వచ్చినట్లు గుస గుసలు బలంగా వినిపిస్తున్నాయి.

# సందడిగా సంక్రాంతి ముగ్గుల పోటీలు




కోదాడ, మేజర్‌న్యూస్ : మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ సంక్రాంతి పండుగ అని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్యలు అన్నారు. ఆదివారం పట్టణంలోని పెన్షనర్స్ సంఘం కార్యాలయం ఆవరణలో కోదాడ పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను అందజేసి మాట్లాడారు. మన పూర్వీకుల నుండి వస్తున్న తెలుగు ప్రజల ఆచార వ్యవహారాలు సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకొని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొల్లా ప్రసన్న లక్ష్మీ, కోటిరెడ్డి, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్, చంద్రిక, భారతీ, ఉషారాణి, వీరబాబు, పోటు రంగారావు, భ్రమరాంబ,శోభారాణి, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

***22వ వార్డులో :*** సంక్రాంతి పండుగ సందర్భంగా కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని



22వ వార్డులో చంద్రశేఖర్ రెడ్డి కాటన్ రెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల ప్రారంభించారు. ముగ్గుల పోటీల అనంతరం గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, మాజీ ఎడమ కాలువ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ సర్పంచులు వెంకటరత్నం బాబు పారా సీతయ్య లు పాల్గొని బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముగ్గులు మన సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని అన్నారు. భావితరాల వారికి సంస్కృతి సాంప్రదాయాలు తెలిసే విధంగా ప్రతి సంవత్సరం ముగ్గులు పోటీలు నిర్వహించాలని సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బాల్ రెడ్డి, కవితా కాలేజీ ప్రిన్సిపాల్ గద్దె రఘు, భాగం కోటయ్య, పత్తిపాక జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



**చండూరు :** విద్యార్థులకు క్రీడలు ఆత్మస్థైర్యాన్ని నింపుతాయని, క్రీడల వల్ల విద్యార్థులలో స్నేహభావం పెరుగుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. చండూరు మండల కేంద్రంలోని గాంధీజీ హైస్కూల్లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడోత్సవాల్లో భాగంగా ముగ్గుల పోటీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మత బేధాలు లేకుండా విద్యార్థులు స్నేహభావంతో మెలగాలని, ఇలాంటి క్రీడల పోటీలలో తరచూ పాల్గొనాలని అన్నారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి డివైఎఫ్ఐ మంచి కృషి చేస్తుందని కొనియాడారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి మాట్లాడుతూ ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో డివైఎఫ్ఐ నిర్వహించే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, విద్యార్థులు మంచి మార్గంలో నడిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరును తేవాలని కోరారు. అనంతరం పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది, కార్యక్రమము నిర్వహణకు అనుమతి ఇచ్చిన గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులును, డైరెక్టర్ సరికొండ వెంకన్నను డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ డివిజన్ నాయకులు పగిళ్ల మధు, పగిళ్ల పరమేష్, మండల ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న, కట్ట లింగస్వామి, మండల నాయకులు పగిళ్ల సాయి తేజ, గాంధీజీ హైస్కూల్ ప్రిన్సిపల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

***చౌటుప్పల్ :*** మహిళలలో సృజనాత్మకతను వెలికితీయడమే ముగ్గుల పోటీ లక్ష్యమని



ట్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ పాఠశాలలో సంక్రాంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల మహిళ ఉపాధ్యాయులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఉజ్జిని మంజుల ప్రసంగించారు. పోటీలలో నెగ్గిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వెన్ రెడ్డి సంధ్య, కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, విద్యాసంస్థల చైర్మన్ కేవిబి కృష్ణరావు తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.



**మోతె :** మండలం పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ మహిళలలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విజేతలను గుర్తించి బహుమానాలు అందజేసిన మండల సమన్వయ కమిటీ చైర్మన్ కొండపల్లి సత్యనారాయణ రెడ్డి (చినబాబు), మోతె మండల కాంగ్రెస్ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

***మెతె :*** రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్



కుమార్‌రెడ్డి, గౌరవ కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆడపడుచులకు సంక్రాంతి కానుకగా నిధులను ఇవ్వడం జరిగింది. వీటిని గౌరవ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశానుసారం కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అన్ని గ్రామాల ఆడపడుచులకు ప్రొసిడింగ్ లెటర్స్ అందజేసిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఇట్టి కార్యక్రమం లో వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

***చౌటుప్పల్ :*** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని పాటిమీది ఆంజనేయస్వామి గుడినందు గల సిటీ మోడల్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి పండుగ, స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగవల్లులతో పాఠశాల ఆవరణ మొత్తం తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారేపల్లి గోదాదేవి మాట్లాడుతూ ప్రతి పండుగ ప్రకృతి మమేకమై ఉంటుందని తెలిపారు. ముందస్తుగా విద్యార్థులకు సంక్రాంతి భోగి కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిరుద్యోగ భృతి చెల్లించాలి

## మల్లం మల్లేష్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం యూత్ డిక్లరేషన్‌లో పేర్కొన్న విధంగా నిరుద్యోగ భృతి ఇవ్వాలని ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల వయస్సు పెంపు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా యూత్ డిక్లరేషన్‌లో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించడం జరిగింది. కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా ఇప్పటివరకు నిరుద్యోగ భృతి ఊసే లేకుండా పోయింది ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ ల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసింది. ప్రభుత్వం కొత్తగా ప్రభుత్వ ఉద్యోగుల వయస్సు పెంపు ఆలోచన చేస్తుంది దీనివలన నిరుద్యోగం మరింత పెరిగే అవకాశం ఉంది గత 11 సంవత్సరాలుగా ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తుంటే మళ్ళీ ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల వయసు పెంచడం అంటే నిరుద్యోగులకు మొండి చేయి చూపడమే అన్నారు ప్రభుత్వం ఏదైతే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌ఓకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్ నాయకులు పాలాది కార్తీక్, కర్లపూడి రాము, గోగు నవదీప్, కళ్యాణ్, ఎండి షరీఫ్, మాదాసు రావణ్, సందీప్, యశ్వంత్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్దులకు దుప్పట్లు పంపిణీ

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం కొప్పోల్ గ్రామంలో ఆదివారం శివ శంకర్ ఏజన్సీస్ యజమాని కజ్జం సుధాకర్ వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సుమారు 100 మంది వృద్దులకు తమ వంతు సాయంగా దుప్పట్లు పంచానని, ఇకముందు కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు, జెల్ల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : శ్రీ స్వామి వివేకానంద జయంతి ఆదివారం నాపిట్టలగూడెం గ్రామంలో, గ్రామ పెద్దలు,పిల్లలు వివేకానంద జయంతి లో పాల్గొని ఘనంగా జరుపుకోవడం జరిగింది. పిట్టలగూడెం గ్రామనికి చెందిన పోలే గోవర్ధన్ గారి కుమారుడు స్వామి వివేకానంద వేషధారణలో గ్రామ పెద్దలను పిల్లలను ఆకట్టుకున్నాడు. స్వామి వివేకానంద ఎంతో మంది యువతకు స్ఫూర్తి. ఆధునిక భారతావనిలో యువతలో ఉండాల్సిన లక్షణాలను చెప్పిన మొదటి వ్యక్తి అని ప్రజలకు వివరిచ్చారు.

***నల్గొండ టౌన్ :*** స్వామి వివేకానంద జయంతి, యువజన దినోత్సవం సందర్భంగా నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి హైదరాబాదు రోడ్డులోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వివేకానంద బోధనలు నేటిసమాజానికి ముఖ్యంగా యువతకు అనుసరణీయమని నేటి యువత వారి మార్గాన్ని అనుసరించి సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా గ్రంధాలయమాజీ అధ్యక్షులు రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల యాదగిరి, మెరుగు గోపి, బొజ్జ వెంకన్న, దొడ్డి రమేష్,వార్డు ఇంచార్జ్ శామ్ సుందర్ గంజి రాజేందర్ వీరమళ్ళ భాస్కర్, సిరిగిరి సురేష్ రెడ్డి, పిన్నపు రెడ్డి సైదిరెడ్డి మామిడి సత్తయ్య, రామకృష్ణ రెడ్డి, శ్రీపాద కృష్ణమా చారి, చింతపల్లి రాజి రెడ్డి, వడ్డే దేవేందర్ రెడ్డి, అలంపూరి నర్సింహా తదితరులు ఉన్నారు.

సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు వద్దగలస్వామి వివేకానంద విగ్రహానికి ఆయన జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం డాక్టర్ కేశవులు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఉపన్యాసాల ద్వారా యువతలో కలిగించిన చైతన్య వల్ల ఆయన జయంతిని జాతీయ యువ దినోత్సవం గా జరుపుకోవడంఎంతో సమంజసం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సందీప్, మధు, నిరంజన్, శ్రీహరి,రవీందర్, సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

***హాలియా :*** స్వామి వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకం అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో ఆదివారం సాయంత్రం భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద 162 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతీయ యువతకు స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకం అని పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ అన్నారు. ధైర్యంగా,భయం లేకుండా యువత సరైన లక్ష్యాలను సాధించేందుకు పట్టుదలతో, కార్యదీక్షతో కృషి చేయాలని స్వామి వివేకానంద భారతీయ యువతను తన జీవితాంతం మేల్కొలిపిన గొప్ప మానవతావాది స్ఫూర్తి ప్రదాత అని ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయకం అని, మందా సైదులు రావు గౌతమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎ.ఎస్.ఐ. యడవెల్లి సోమశంకర్, రామకృష్ణారావు, యడవెల్లి సునీత, యడవెల్లి రమేష్, మేగావత్ రామచంద్ర నాయక్,మణితేజ్, శాలిని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. మందా సైదులు రావు గౌతమ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాల్గొన్నారు.

***నేరేడుచర్ల :*** పట్టణంలో స్వామివివేకానేంద జయంతి ఉత్సవాలు సరికొప్పుల నాగేశ్వరరావు, జింకల భాస్కర్,దేవిరెడ్డి నాగిరెడ్డి, యారవ సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంరతం వారు మాట్లాడుతూ యువత వివేకానందుడి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జుట్టుకొండ సత్యనారాయణరెడ్డి, బట్టు మధు, నగేష్, సురేష్, వెంకట్‌రెడ్డి, సోమేష్,కొప్పు రామకృష్ణ, బాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా " సూర్య " దినపత్రిక

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నేరడుగొమ్ము మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా సూర్య దినపత్రిక తన వారసత్వాన్ని కొనసాగిస్తూ ముందుకు కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులతో కలిసి సూర్య దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని లోపాలను ప్రజలకు ప్రభుత్వం చేయాల్సిన పనులను పత్రికలో వార్తలుగా రాస్తూ సూర్య దినపత్రిక ముందుకు సాగుతుందన్నారు.అదే ఒరవడిని కొనసాగిస్తూ మిగతా పత్రికలకు ఆదర్శంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా వారి అభివృద్ధి కోసం సూర్య దినపత్రిక తన వార్తల ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ పత్రిక ఉన్నత స్థానానికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం ఆంజనేయులు యాదవ్, న్యూస్ టు డే యూ ట్యూబ్ ఛానెల్ హరీష్, సూర్య రిపోర్టర్ బెజవాడ శంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మురళీ కృష్ణ, మాజీ సర్పంచ్ పంబల అంజయ్య, పంబల పర్వతాలు, ఎల్లయ్య, వాలీబాల్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ చంద్రశేఖర్ గౌడ్, సిద్ధు, వీరేందర్, వాసుదేవ్, భాను, విజేయుడు, నాగరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో ట్రాఫిక్‌ను పర్యవేక్షించిన మల్టీ జోన్ ఐజి



కోదాడ, మేజర్‌న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాదు నుండి ఆంధ్రప్రదేశ్‌కు తరలి వెళ్తున్న ప్రయాణికుల వాహనాలతో రహదారిపై భారీగా వాహనాలు తరలి వెళ్లిన విషయం తెలిసిందే. కాగా ఆదివారం మల్టీ జోన్ ఐ జి సత్యనారాయణ తెలంగాణ ఆంధ్ర సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్ట్ వద్ద ట్రాఫిక్ ను స్థానిక పోలీసులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారీ ట్రాఫిక్ దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కాకుండా, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిత్యం పర్యవేక్షించేందుకు నల్లగొండ, సూర్యాపేట ఎస్పీల ఆధ్వర్యంలో ఇద్దరు డిఎస్పీలు, 33 మంది సీఐలు, పలువురు ఎస్ఐలతో కలిపి మూడు విడుదలగా విధులు నిర్వహించేందుకు 500 మందికి పైగా సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఇదే పర్యవేక్షణ సంక్రాంతి అనంతరం ఆంధ్ర రాష్ట్రం నుండి తిరిగి హైదరాబాదుకు వెళ్లే వరకు కొనసాగుతుందని తెలిపారు. అంతకుముందు ఐజి సత్యనారాయణకు రూరల్ సీఐ రజిత రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలు సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# చైనా మాంజాలను వాడితే కఠిన చర్యలు

## డిప్యూటి రెంజ్ ఆఫీసర్ శేఖర్‌రెడ్డి

కనగల్,మేజర్‌న్యూస్‌: గాలి పటాలకు నైలాన్,చైనా మాంజాలను వాడితే,అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటి రెంజ్ ఆఫీసర్ వి.శేఖర్‌రెడ్డి అన్నారు.ఆదివారం కనగల్‌లో ఏర్పాటు చేసని విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాలి పటాలకు చైనా మాంజాలను,నైలాన్ ధారాలను నిషేదించిందని తెలిపారు.చైనా మాంజాలను మార్కేట్‌లో అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చైనా మాంజాలను వాడ డం వలన పర్యావరణంలోని మనుషులకు,పక్షులకు హానీ కలుగుతుందన్నారు.కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ సౌజన్య సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పెంచుతా

## - సీఐ కొండల్ రెడ్డి



నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సీఐ కే.కొండల్ రెడ్డి అన్నారు. డివైఎఫ్ఐ, ఈతరం యూత్ నన్నూరి అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అనిశెట్టి దుప్పలపల్లిలో నిర్వహిస్తున్న తిప్పర్తి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శాలిగౌరారం సిఐ కె.కొండల్ రెడ్డి విచ్చేసి క్రీడలు ప్రారంభించారు వారు మాట్లాడుతూ నేడు యువత మద్యం మత్తుకి బానిసలు అవుతున్నారని తద్వారా వివక్ష కోల్పోతున్నారు. అలాంటి తరుణంలో వారికున్న చెడు అలవాట్లు నుండి దూరం కావడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అలాంటి క్రీడల ప్రారంభోత్సవానికి ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ క్రీడాకారులు పోటీ తత్వాన్ని పెంచుకోవాలని గెలుపు ఓటమి సహజమని ఆటల్లో ఏ విధంగా అయితే గెలుపు ఓటములు ఉంటాయో అదేవిధంగా, మనిషి జీవితంలో కూడా గెలుపు ఓటములు సహజమని అవి అర్థం చేసుకున్న వాళ్లు జీవితంలో రాణించగలుగుతారని దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని నేడు మన దేశంలో అత్యధిక శాతం యువకులు ఉన్నారని వారు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని అన్నారు. స్థానిక తిప్పర్తి ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ క్రీడలు అనేవి మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని బాడీలో ఉన్న వేస్ట్ మొత్తం చెమట రూపాన వెళ్ళిపోతుందని కొలెస్ట్రాల్ తగ్గించడం కోసం క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని నేడు ఎక్కువ మందిని వెంటాడుతున్న అతిపెద్ద ప్రమాదం గుండె సంబంధిత వ్యాధులని వాటి నుండి రక్షించడం కోసం క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని వారన్నారు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి గారు మాట్లాడుతూ తిప్పర్తి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కి వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి క్రీడాకారులకు స్వాగతం పలుకుతూ అందరూ ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారన్నారు డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పుడు యువతకు అనేక హామీలు ఇచ్చారు వాటిని నెరవేర్చడం ప్రభుత్వం విఫలమవుతుందని ఒలంపిక్ క్రీడల్లో పథకాలు తెచ్చే విషయంలో దేశం చాలా వెనకంజలో ఉందని క్రికెట్ ఒక్కటే కాదు అన్ని క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని యువత డ్రగ్స్ మద్యం గంజాయికి దూరంగా ఉండి ఆరోగ్యకరమైనటువంటి ఆటలు ఆడి వీటి ద్వారా స్నేహబంధం పెరుగుతుందని డివైఎఫ్ఐ చేసే కార్యక్రమాలు యువత ఎదుర్కొంటున్న సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తుందని యువతని ఒక దాటమీద తీసుకొచ్చి వారిలో సమాజ శ్రేయస్ కోసం సమాజాభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ భీమగాని గణేష్, డివైఎఫ్ఐ తిప్పర్తి మండల కార్యదర్శి పోకల శశిధర్, నిర్వహణ కమిటీ సభ్యులు జి.ఏకలవ్య, ఎస్.లింగస్వామి, జే.నాగరాజు, ఎస్.రాజేష్, కోటేష్, నాగరాజు, నవీన్, మైనం సైదులు, గణేషు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టును పరామర్శించిన ఎంజేఎఫ్ నాయకులు

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః ప్రమాదవశాత్తు బైక్ ప్రమాదంలో గాయపడిన మండలంలోని సర్వారం గ్రామానికి చెందిన మన తెలంగాణ రిపోర్టర్ ఒగ్గు విశాఖను ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రఘు ప్రమాదానికి సంబంధించిన ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రబమంలో ఎంజేఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాకేష్‌కుమార్,కమిటీ సభ్యులు మహేష్,రాయల వెంకన్న పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: ఐఎన్‌టియూసి ఆధ్వర్యంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి గత సంవత్సరకాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రచురించిన క్యాలెండర్‌ను ఆదివారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రచారం చేయడంలో ఐఎన్‌టియూసి ముందుందని ఐఎన్‌టియూసి నాయకులను అభినందించారు. కార్యక్రమంలో ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, చింతకాయల రాము, బెల్లంకొండ గురవయ్య, మేళ్లచెర్వు ముక్కంటి, రాళ్లబండి శ్రీనివాసచారి, నాగరాజు, సురేష్ పాల్గొన్నారు.



# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా శంకర్ నాయక్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ధర్మారం గ్రామానికి చెందిన ధనావత్ శంకర్ నాయక్‌ని నియమించారు. ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డిలు మండల అధ్యక్షునిగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ అయినాలా చైతన్య మహేందర్రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, సీనియర్ నాయకుడు ఎలగల రాజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని, పార్టీ బలోపేతం చేస్తూ కార్యకర్తలను ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకని వెంకటేష్, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ధనావత్ మోహన్ బాబునాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మండల ఉపాధ్యక్షుడు రాజారాం, సుదర్శన్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సోన్నాల రఘు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు రమేష్, మాజీ సర్పంచులు బానోతు బాబు నాయక్, ఎలగల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, నాయకులు ధూప్ సింగ్ నాయక్, నరేందర్ నాయక్, జిట్ట కిషన్, చాడ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.